# కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

- అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ కృషి
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..
- ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 31 : కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవొద్దని బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆరఎస్ శ్రేణులతో కలిసి గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కాలనీ వాసులు పల్లాకు డప్పుచప్పుళ్ల నడుమ బోనాలు, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. పల్లా ప్రతి ఓటరును కలుస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. లాండ్రీ షాపులో బట్టలు ఇస్త్రీ చేస్తూ, ఆర్ఎంపీ వైద్యుడి వద్ద బీపీ పరీక్షలు చేసుకుంటూ ప్రచారం చేశారు. అనంతరం ధర్మకంచ కూడలిలో పల్లా మాట్లాడారు. తాను ఈ ప్రాంత వాసినని కష్టాల్లో తోడుంటానని అన్నారు. జనగామను సిద్దిపేట, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేస్తానని మాటిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్చి నుంచి ఆసరా పింఛన్లు పెంచడంతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఉచిత బీమా అమలు చేస్తామని పేర్కొన్నారు.



జనగామ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల్లో ఆదరణ చూసి తట్టుకోలేక కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమం శాంతియుతంగా చేసిన విషయం గుర్తు చేశారు. హిందూ-ముస్లింల మధ్య మతం పేరిట మనుషుల్ని విభజించే కుట్ర బీజేపీ చేస్తుందని విమర్శించారు. జనగామను దత్తత తీసుకొని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానన్నారు. పట్టణ రూపు రేఖలే కాకుండా ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చిందేలా సేవ చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, వైస్ చైర్మన్ రాంప్రసాద్, కళింగరాజు, ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రేమలతారెడ్డి, డాక్టర్ రాజమౌళి, పజ్జూరి గోపయ్య, కౌన్సిలర్లు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లవి, నాయకులు యాదగిరిరెడ్డి, డీ శ్రీనివాస్, నీల యాదగిరి, గుర్రం నాగరాజు, కే ఉపేందర్, జనార్దన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మధుసూదన్, బిజ్జాల నవీన్ గుప్తా, నర్సింహులు, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.





వినియోగదారుల సదస్సులో మాట్లాడుతున్న విజయ్‌పాల్‌రెడ్డి

## టెలికాం వినియోగదారుల సదస్సు

జనగామ రూరల్, అక్టోబర్ 31: టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సంస్థ ప్రతినిధులు మండలంలోని యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఫోన్‌లో ప్రత్యేకతలు, సౌకర్యవంతంగా వాడుకునే స్పీడ్ త్రీ, ఫోర్, ఫైజీ గురించి వినియోగదారులకు వివరించారు. అలాగే సైబర్ మోసాలను ఎలా అరికట్టాలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు ఇటువంటి సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు భిక్షమ్, సురేశ్‌బాబు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్‌రావు, శోభారాణి, దయానంద్, డానియల్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

## కళాశాలలో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ

తొర్రూరు, అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మంగళవారం తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు రమేశ్, కుమారస్వామి, సువర్ణ, అన్నపూర్ణ, నర్సయ్య, ఉప్పలయ్యచారి, శివ, మల్లయ్య, అనిత, రాజేశ్, అలీ పాల్గొన్నారు. కొమ్మనపల్లి పాఠశాలలో హెచ్ఎం రాయిపల్లి యాకయ్య, దామోదర్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

పాలకుర్తి, అక్టోబర్ 31: సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధి బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు. ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఏదో ఒక పథకం పొందుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలకుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జనగామలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న లీగల్ సెల్ నాయకులు

## న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 31 : నవంబర్ 4న హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహించే న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా లీగల్ సెల్ (అడహక్ కమిటీ) కన్వీనర్ పసునూరి మురళి కోరారు. మంగళవారం జిల్లా కోర్టు ఎదుట లీగల్ సెల్ ఆధ్వర్యంలో చలో జలవిహార్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, విశిష్ట అతిథులుగా బోయినపల్లి వినోద్ కుమార్, కాలేరు వెంకటేశ్ రానున్నట్లు వెల్లడించారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో న్యాయవాదులు తరలిరావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కోకన్వీనర్ చంద్రశేఖర్, సభ్యులు పానుగంటి శ్రీనివాస్, సృజన్, ఆరెళ్ల వీరమల్లయ్య, రెడ్డబోయిన రాజు, బండి కరుణాకర్, గద్దల అమృతరావు, ఆకుల శ్రీనివాస్, బండి మధుసూదన్, మేకల స్వప్న, కే ఎల్లారెడ్డి, హరీశ్‌రెడ్డి, దాసు, సత్తయ్య, కవిత, శ్రీమాన్, మల్లేశ్, దయామణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్ నాయక్

## సీఎం కేసీఆర్ సభకు తరలి రావాలి

గార్ల, అక్టోబర్ 31: ఇల్లందులో బుధవారం జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వినాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ మూడు శివాజీ, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ మందపు భాస్కర్‌రావు, మండల కో ఆప్షన్ ఖదీర్‌బాబా, బీసీ సెల్ నాయకులు తోట కొండలరావు, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేశ్ పాల్గొన్నారు.

# సర్కారు దవాఖానల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం

- మహిళల ఆరోగ్యమే సర్కారు ధ్యేయం
- అంకితభావంతో పనిచేయాలి
- డీఎంహెచ్‌వో చేపూరి ప్రశాంత్



జనగామ అర్బన్ పీహెచ్‌సీలో కేసీఆర్ కిట్ అందిస్తున్న డీఎంహెచ్‌వో ప్రశాంత్


జనగామ చౌరస్తా, అక్టోబర్ 31 : సర్కారు దవాఖానల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని డీఎంహెచ్‌వో చేపూరి ప్రశాంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి మంగళవారం ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్, రుతుక్రమ సమస్యలు, మూత్రనాళ ఇన్ఫెక్షన్, కుటుంబ నియంత్రణ, మెనోపాజ్, లైంగిక వ్యాధులు, పోషక లోపాలు, ఇన్‌ఫెర్టిలిటీ, ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిపుణులైన మహిళా వైద్యుల ఆధ్వర్యంలో చేస్తున్నట్లు పేర్కొన్నారు. చికిత్స అవసరమైన వారిని స్పెషాలిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలన్నది ప్రభుత్వ ధ్యేయమన్నారు. 84 మంది వైద్య పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అనంతరం గర్భిణులకు కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శ్రీతేజ, సామాజిక ఆరోగ్య అధికారి రెహమాన్, సిబ్బంది లావణ్య, స్వప్న, రాజకుమారి, జ్యోతి, ఆరోగ్య సిబ్బంది అనిత, స్వప్న, అలివేలు, ఉపేంద్ర, మణెమ్మ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బచ్చన్నపేట సీహెచ్‌సీ తనిఖీ

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని సీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. ఓపీ, ఆరోగ్యలక్ష్మి కౌంటర్లు, వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీ సేవలు పెంచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే సర్కారు ఆశయమన్నారు. అందుకు అనుగుణంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్‌గౌడ్, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు బాగు చేయరూ..

జనగామ రూరల్, అక్టోబర్ 31 : మండలంలోని పలు గ్రామాల్లోని సీసీ కెమెరాలు పని చేయడం లేదు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తుల సంచారం, అసాంఘిక పనులకు సీసీ కెమెరాలతో అడ్డుకట్ట వేయొచ్చని స్థానికులు అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వాటిని బాగు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సిద్దెంకిలో పని చేయని సీసీ కెమెరాలు